పోలీస్ స్పోర్ట్స్ విజేతలకు అభినందనలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో హైదరాబాద్ సిటీ పోలీసులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అన్నారు. ప్రతిభ కనబర్చిన పోలీస్ క్రీడాకారులను శుక్రవారం సీపీ అభినందించారు. ఈ పోటీల్లో 236 మంది పోలీసు సిబ్బంది 26 విభాగాల్లో పోటీ పడి 9 ఓవరాల్ ఛాంపియన్ షిప్ టైటిల్స్‌తో పాటు 67 బంగారు, 32 రజత, 23 కాంస్య పతకాలను గెలుచుకున్నారు. ఒకవైపు పోలీసుగా తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూనే మరోవైపు క్రీడల్లో రాణించడానికి అవసరమైన అంకితభావం, కఠినమైన శిక్షణతో సిటీ పోలీసులు విజేతలుగా నిలిచారని సీవీ ఆనంద్ అన్నారు. క్రీడాకారుడుగా పాఠశాల, కళాశాల స్థాయిలో తన అనుభవాలను గుర్తుచేసుకున్న సీపీ.. క్రీడలు క్రమశిక్షణ, జట్టు కృషిని, జీవితంలో సవాళ్లను అధిగమించే మానసికస్థైర్యాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. రాబోయే ఆల్‌ఇండియా స్పోర్ట్స్ మీట్‌లో రాణించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికి పూర్తి పరిపాలనా సహకారాన్ని అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భాస్కర్, అదనపు డీసీపీ బి.కిష్టయ్య, ఏసీపీ కిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ అధికారినంటూ సైబర్ మోసం

జూబ్లీహిల్స్ : తన ఫ్లాట్‌ను ఆన్‌లైన్ ద్వారా అమ్మకానికి పెట్టిన ఓ వ్యక్తికి ఆర్మీ అధికారిని అంటూ ఫోన్ చేసి బురిడీ కొట్టించిన సైబర్ నేరగాడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. శ్రీనగర్ కాలనీలోని జ్యోతి ప్రహ్లాద్ అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న అభిషేక్ అనే యువకుడు ఓ ప్రైవేట్ సంస్థలో మార్కెటింగ్ హెడ్‌గా పని చేస్తున్నారు. ఇటీవల తన ఫ్లాట్‌ను అమ్మేందుకు మ్యాజిక్ బ్రిక్స్, 99 ఎకర్స్ అనే సైట్లలో ప్రకటన ఇచ్చారు. రెండు రోజుల క్రితం అశోక్ కుమార్ అనే వ్యక్తి అభిషేక్‌కు ఫోన్ చేసి తాను ఆర్మీ అధికారిని అంటూ పరిచయం చేసుకున్నాడు. ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని.. దీనికోసం ముందుగా ఆర్మీ మర్చంట్ అకౌంట్ లో ట్రాన్సాక్షన్ వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పాడు. ఆర్మీ మర్చంట్ అకౌంట్‌కు రూ.1 ముందు పంపాలని చెప్పాడు. అకౌంట్‌లోకి రూ .1 వచ్చిన తర్వాత వెనక్కిపంపించాడు. ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తున్నట్టు నమ్మించి రెండు దఫాలుగా మొత్తం రూ.98 వేలను బాధితుడి అకౌంట్ నుంచి కాజేశారు. దీంతో తాను సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించిన బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హైదర్షాకోట్‌లో బాలికపై లైంగికదాడి

- వేర్వేరుగా ఐదుగురు దారుణం
- ఆలస్యంగా వెలుగులోకి ..
- ఐదుగురిని అదుపులోకి తీసుకున్న నార్సింగి పోలీసులు
- నలుగురిపై కేసు నమోదు పై అనుమానాలు?

మణికొండ, ఫిబ్రవరి 7: బలవంతంగా బాలికను ఎత్తుకెళ్లి ఐదుగురు యువకులు లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగర శివారు ప్రాంతంలోని హైదర్షాకోట్ గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో బాలిక(15) పదవ తరగతి చదువుకుంటున్నది. అదే ప్రాంతంలో నివాసముండే సాయి(21), మధుసూదన్(20), జయంత్(21), తరుణ్‌కుమార్(21)లతో పాటు మరో యువకుడు కొన్నిరోజులుగా బాలికను వెంటపడుతూ వేధిస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ 20న సాయంత్రం పార్కులో ఆడుకుంటున్న బాలికను ఆటోలో బలవంతంగా ఎక్కించుకున్న సాయి, మధుసూదన్, జయంత్‌లు స్నేహితాహిల్స్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకువెళ్లి ఒకరి తర్వాత లైంగికదాడికి పాల్పడ్డారు. అనంతరం అక్కడ నుంచి రాత్రి పదిగంటలలోపు పార్కు వద్ద బాలికను వదిలేసి పారిపోయారు. లైంగిక దాడి చేసినట్లు ఎవరికైనా చెబితే చంపేస్తామంటూ బెదిరించగా.. బాలిక ఇంటికి వెళ్లిపోయింది. మరుసటి తరుణ్‌కుమార్, మరో స్నేహితుడితో కలిసి సెప్టెంబర్ 21న ఆ బాలికను బలవంతంగా ఎత్తుకెళ్లి స్థానికంగా ఉన్న ఈఎన్‌టీకాలనీలో ఒకరి తర్వాత ఒకరు లైంగికదాడికి పాల్పడ్డారు. ఎవరికీ చెప్పొదంటూ బెదిరించి ఇంటికి పంపించారు. ఇదిలావుండగా.. కొన్నిరోజులుగా బాలిక ఇంట్లో భయంభయంగా కొట్టుమిట్టాడుతుండటంతో తల్లిదండ్రులు ప్రశ్నించగా జరిగిన విషయాన్ని వివరించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం తల్లిదండ్రులతో కలిసి బాలిక నార్సింగి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఐదుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి వెల్లడించారు.

చేసింది ఐదుగురు.. ఎఫ్ఐఆర్‌లో నాలుగురి పేర్లు

ఐదుగురు వ్యక్తులు తనపై లైంగికదాడి చేసినట్టుగా బాధిత బాలిక చెబుతుండగా.. నార్సింగి పోలీసులు మాత్రం కేవలం నలుగురు యువకులేనంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఐదోవ్యక్తిని తప్పించేందుకు అధికారులు యత్నిస్తున్నారంటూ బాధితురాలి సంబంధీకులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులు సైతం ఐదుగురిని అరెస్టు చేశామని చెబుతుండగా .. అధికారులు మాత్రం ఓ యువకుడిని తప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ తెలుస్తోంది. ఏ1గా ఉండాల్సిన సాయి అనే నిందితుడి పేరును ఏ4గా మార్చారంటూ బాధిత కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిందితులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఒడిశా కేంద్రంగా గంజాయి రవాణా..

లేడీ డాన్ సహా మరో ఇద్దరు అరెస్ట్.. 14.5కిలోలు స్వాధీనం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): ఒడిశా కేంద్రంగా నగరానికి గంజాయి తరలిస్తున్న ఒక లేడీ డాన్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద నుంచి రూ.3.5లక్షల విలువ చేసే 14.50కిలోల గంజాయి, రూ.5లక్షల విలువ చేసే కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఆబ్కారీ పోలీసుల కథనం ప్రకారం.. సునీతాదాస్ గంజాయి సరఫరా చేస్తుంది. ఒడిశాలోని మల్కాన్‌గిరి జగ్గల్‌దేవ్‌పూర్ నుంచి తక్కువ ధరలో గంజాయి కొనుగోలు చేసి నగరంలోని ధూల్‌పేట, ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం ఒడిశా నుంచి కారులో గంజాయిని ధూల్‌పేటకు రవాణా చేస్తుండగా సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు, హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులతో కలిసి హయత్‌నగర్‌లో పట్టుకున్నారు. అయితే ఎవరికీ అనుమానం రాకుండా సునీతాదాస్ కారు డిక్కీలో ప్రత్యేకంగా రూపొందించిన అరలో గంజాయిని పెట్టి రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు సునీతాదాస్‌తో పాటు కారు డ్రైవర్ ఇస్తియా ఖురేషీ, కంకన్‌సనలను అరెస్టు చేశారు. గంజాయిని, కారును స్వాధీనం చేసుకుని, తదుపరి విచారణ నిమిత్తం కేసును హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

200 కేజీలు..

చాంద్రాయణ గుట్ట , ఫిబ్రవరి 7 : గంజాయిని తరలిస్తున్న అంతర్ రాష్ట్ర విక్రేతను చాంద్రాయణగుట్ట పోలీసులు, దక్షిణ, తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులు కలిసి శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతడి వద్ద నుంచి రూ.50 లక్షల విలువ చేసే గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ, తూర్పు మండలం డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ స్వామి, చాంద్రాయణగుట్ట ఏసీపీ మనోజ్‌కుమార్ ,ఇన్‌స్పెక్టర్లు శ్రీరాంసైదాబాబు, గురునాథ్‌లతో కలిసి వివరాలను వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఎర్రపల్లి గ్రామం మెగ్యా నాయక్ తండాకు చెందిన జాదవ్ శివరాం(34), సహచరుడు బనావత్ జైపాల్‌తో కలిసి 2015 నుంచి గంజాయిని అమ్ముతున్నాడు. శివరాం.. గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు, వైజాగ్,అదే విధంగా ఒడిశా, మహారాష్ట్రల నుంచి తెచ్చి తెలంగాణలో అమ్ముతున్నాడు. ఇందులో భాగంగా గురువారం రాత్రి కారులో గంజాయి తీసుకొని శంషాబాద్ నుంచి ఎల్‌బీనగర్‌కు వెళ్తుండగా చాంద్రాయణ గుట్ట ఫ్లైఓవర్ వద్ద పోలీసులు తనిఖీల్లో పట్టుబడ్డాడు. అందులో ఉన్న 200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఒడిశాలోని లాంతపుత్ ప్రాంతానికి చెందిన సుభాష్ వద్ద మూడు రోజుల క్రితం గంజాయిని కేజీ రూ.4 వేల చొప్పున 200 కేజీలు కొని రూ.8వేలకు కస్టమర్లకు విక్రయిస్తున్నట్లు తెలిపాడు. శివరాంను రిమాండ్‌కు తరలించగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

అక్రమ హోర్డింగ్‌లు ఎక్కడున్నా తొలగిస్తాం

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో/శంషాబాద్‌రూరల్, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు శుక్రవారం యూనిపోల్స్, అక్రమ హోర్డింగ్‌లను తొలగించారు. బెంగళూరు జాతీయరహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా తొలగించింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 17 హోర్డింగ్‌లను అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినట్లు గా హైడ్రా అధికారులు గుర్తించారు. మున్సిపల్ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో వా రు తొలగించారు. శంషాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 140 హోర్డింగులు ఉన్నాయి. వాటిలో 123 వాటికి అనుమతి ఉంది. 2023 వరకు వాటి నుంచి రుసుములు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. మరో 17 హోర్డింగ్‌లకు ఎలాంటి అనుమతి లేదని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. హోర్డింగ్‌ల ద్వారా ఏడాదికి దాదాపు కోటి రూపాయలకు పైగా ఆదాయం వస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తెలిపారు. అయితే గత సంవత్సరం నుంచి రు సుము తీసుకోవడంలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో అక్రమంగా ఉన్న హోర్డింగ్స్‌ను కూల్చేసిన తర్వాత కమిషనర్ రంగనాథ్ మాట్లాడు తూ.. అక్రమహోర్డింగ్‌లు ఎక్కడ ఏర్పాటుచేసినా తొలగిస్తామని తెలిపారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల మున్సిపాలిటీల్లో ఎక్కడైనా ఇలాంటి హోర్డింగ్‌లు ఉంటే వాటిని తొలగించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రజా భవన్ సమీపంలో వృద్ధుడి దారుణ హత్య

ఖైరతాబాద్, ఫిబ్రవరి 7 : ఉప ముఖ్య మంత్రి నివాసంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ అధికార, పోలీసు యంత్రాంగం నిత్యం సందర్శించే ప్రజాభవన్‌కు కూతవేటు దూరంలో ఓ వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఎనిమిది పదులు దాటిన వృద్ధుడిని సొంత మనమడు చంపాడు. అడ్డుకోబోయిన తల్లిపైనా కత్తితో దాడి చేశాడు. అలస్యంగా వెలుగు చూసిన ఈ ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సోమాజిగూడ డివిజన్‌లోని బీఎస్ మక్తాకు చెందిన వి. చంద్రశేఖర్ జనార్ధన్ (84) వ్యాపారవేత్త. అతనికి బాలానగర్, తదితర ప్రాంతాల్లో ఇంజినీరింగ్ పరిశ్రమలు ఉన్నాయి. కోట్లాది రూపాయల ఆస్తి ఉండడంతో దానిపై మనుమడు కిలారు కీర్తి తేజ (23) కండ్లు పడ్డాయి. యూఎస్‌లో ఎంఎస్ చేసిన కీర్తి తేజ ప్రస్తుతం లాంకోహిల్స్ లో నివాసం ఉంటున్నాడు. గత కొంత కాలంగా ఆస్తి కోసం తాతతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం తాత వద్దకు వచ్చి గొడవకు దిగాడు. అతను మందలించడంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా పొడిచాడు. దీంతో వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. అడ్డువచ్చిన కన్న తల్లిపైనా దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ప్రైవేట్ దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోప్యంగా ఉంచిన పోలీసులు

పారిశ్రామికవేత్త , వయోవృద్ధుడు చంద్రశేఖర్ జనార్ధన్ హత్య 24 గంటల తర్వాత వెలుగు చూసింది. హంతకుడు కిలారు కీర్తి తేజ గురువారం నుంచి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి సవాసంతో పాటు ముఖ్యమంత్రి, కేబినేట్ మంత్రులు, ఉన్నతాధికారులు నిత్యం సందర్శించే ప్రజాభవన్ సమీపంలో హత్య జరిగి 24గంటలు గడిచినా నిందితుడి ఆచూకి కనుగొనడంలో పోలీసులు విఫలమైనట్లు తెలుస్తోంది.. హత్యోదంతంలో హతుడు, హంతకుడు ఇద్దరూ సంపన్నులే. ఈ నేపథ్యంలో ఘటనను గోప్యంగా ఉంచడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మస్తాన్ సాయి కేసులో డ్రగ్స్ మూలాలపై నజర్..!

రంగంలోకి దిగిన నార్కోటిక్స్ టీం

హార్డ్ డిస్క్, ఫోన్లలో డ్రగ్స్ లింకులపై ఆరా

సోమవారం కస్టడీకి అనుమతి వస్తుందనే ఆశాభావంలో పోలీసులు

సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఫిబ్రవరి 7 (నమస్తే తెలంగాణ): మహిళల్ని లోబరుచుకొని డ్రగ్స్‌కు అలవాటు చేయడంతో పాటు వారి నగ్న వీడియోలతో సెక్స్ వ్యాపారం చేసిన మస్తాన్ సాయి కేసు పోలీసులకు ఒక సవాల్‌గా మారింది. ఇందులో కేవలం మహిళల అంశమే కాకుండా కీలకమైన డ్రగ్స్ మహమ్మారి జాడలు పుష్కలంగా ఉండటంతో ఆ దిశగా పోలీసులు దృష్టిసారించారు. ఇప్పటికే లావణ్య ఇచ్చిన, పోలీసులు స్వాధీనం చేసుకున్న హార్డ్‌డిస్క్‌లు, ఫోన్లకు సంబంధించి ఫోరెన్సిక్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో విచ్చలవిడిగా మస్తాన్ సాయి డ్రగ్స్ పార్టీలు నిర్వహించినట్లుగా పలు ఆధారాలు లభ్యమైన దరిమిలా డ్రగ్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎవరు ఇస్తున్నారు? అసలు దీని వెనక ఎంత పెద్ద రాకెట్ ఉందనే వివరాలు రాబట్టడం పోలీసులకు అత్యంత కీలకమైన టాస్క్‌గా మారింది. అందుకే నార్కోటిక్స్ విభాగం రంగంలోకి దిగేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆ మేరకు మస్తాన్ సాయి కస్టడీ కోసం నార్సింగి పోలీసులు గతంలోనే కస్టడీ పిటిషన్ వేసిన దరిమిలా సోమవారం కోర్టు అనుమతి ఇస్తుందనే ఆశాభావంలో ఉన్నారు.

పుష్కలంగా డ్రగ్ సరఫరా...

మస్తాన్ సాయి ఎపిసోడ్‌లో హార్డ్ డిస్క్‌లో వందలాది మంది అమ్మాయిలు, వివాహిత మహిళల నగ్న వీడియోలు ఉన్నట్లుగా పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అంతమందిని వలలో వేసుకునేందుకు మస్తాన్ విచ్చలవిడిగా డ్రగ్ పార్టీలు నిర్వహించాడనేది సుస్పష్టం. మరి ఈ పార్టీల్లో వినియోగించేందుకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయనేది ఇప్పుడు కీలకమైన అంశంగా మారింది. దీంతో పాటు లావణ్య ఈ నెల 4న ఇచ్చిన ఫిర్యాదులో తనను డ్రగ్ కేసులో ఇరికించేందుకు మస్తాన్ సాయి-ఆర్జే శేఖర్ బాషా స్కెచ్ వేశారంటూ సంభాషణ రికార్డింగ్‌ను కూడా ఇచ్చింది. అందులో ఇద్దరూ మాట్లాడుకున్న సమయంలో లావణ్యను ఎలా ఇరికించాలంటూ వేసుకున్న ప్లాన్‌లో డ్రగ్స్‌ను లావణ్య విల్లాలో ఎక్కడో ఒక చోట పెడతానని శేఖర్ బాషా అన్నాడంటే అప్పటికే అతని వద్ద డ్రగ్స్ ఉన్నాయని అర్థమవుతుంది. దీంతో పాటు ఉన్నిత్ రెడ్డి అనే వ్యక్తి 135.2 గ్రాముల డ్రగ్స్‌ను తూకం వేసే ఫొటోను మస్తాన్ సాయికి పంపాడని, అది హార్డ్ డిస్క్‌లో ఉందని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నది. దీని ద్వారా కూడా మస్తాన్‌కు పుష్కలంగా డ్రగ్స్ సరఫరా ఉందనేది తేటతెల్లమవుతుంది. అందుకే మస్తాన్ నుంచి కీలకమైన సమాచారం సేకరించే అవకాశాలు ఉన్నందున నార్కోటిక్స్ బ్యూరో కూడా రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. మస్తాన్ సాయిని వారం పాటు కస్టడీకి ఇవ్వాలని నార్సింగి పోలీసులు ఇప్పటికే రాజేంద్రనగర్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు సోమవారం కు విచారణ వాయిదా వేసింది. ఆరోజు కోర్టు నుంచి అనుమతి వస్తుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

విమానంలో సాంకేతికలోపం

- ఐదు గంటలు ఆలస్యంగా ప్రయాగ్‌రాజ్‌కు ..
- ప్రయాణికులకు తప్పని ఎదురుచూపులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 7(నమస్తే తెలంగాణ) : హైదరాబాద్ నుంచి ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాకు వెళ్లాల్సిన విమానం శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే నిలిచిపోయింది. సాంకేతిక కారణాలతో శుక్రవారం ఉదయం 10.30గంటలకు బయలుదేరాల్సిన స్పైస్ జెట్ విమానం ఐదున్నర గంటలు ఆలస్యమైంది. దీంతో ఎప్పుడు విమానం హైదరాబాద్ నుంచి బయలుదేరుతుందనే విషయం తెలియక ప్రయాణికులు ఆందోళన చెందారు. ఐదారు గంటలుగా విమానాశ్రయంలోనే పడిగాపులు కాసిన ప్రయాణికులు.. జీఎంఆర్, స్పైస్ జెట్ నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మధ్యాహ్నం 4.30గంటల తర్వాత విమానం బయలుదేరినట్లుగా ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. అయితే ప్రయాగ్‌రాజ్ వెళ్లాల్సిన వారిలో టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండతోపాటు, పలువురు సినీ ప్రముఖులు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు కూడా ఉన్నట్లుగా తెలిసింది. వీరంతా ఎయిర్‌పోర్టు లాబీలోనే నిలిచిపోయినట్లుగా సమాచారం. అయితే కుంభమేళా పుణ్య స్నానాలకు హైదరాబాద్ నుంచి నిత్యం వందలాది మంది ప్రయాణిస్తుండగా... అర్ధంతరంగా విమాన సేవలకు అంతరాయం ఏర్పడటంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కుంభమేళకు వెళ్లే వారి సంఖ్య భారీగా ఉండటంతో... విమానయాన సంస్థలు టికెట్ ధరలు భారీగా పెంచాయి. రూ. 30-40వేలు పెట్టి విమాన టికెట్లు బుక్ చేసుకుంటే, సమయానికి వెళ్లకపోవడంపై ప్రయాణికులు ఆగ్రహంతో ఊగిపోయారు.

న్యాయం కోసం వస్తే యువతిపై కానిస్టేబుల్ లైంగిక దాడి

మేడ్చల్ : న్యాయం కోసం పోలీస్టేషన్‌కు వచ్చిన యువతి (31)ని మాయ మాటలతో కానిస్టేబుల్ లోబర్చుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, గర్భవతిని చేశాడు. అప్పటికే పెళ్లి అయిందన్న విషయం తెలుసుకున్న యువతి అతడిని నిలదీయగా దాడిచేసి, నోరు మూయించాలని ప్రయత్నించాడు. ఇది మేడ్చల్ పోలీస్టేషన్‌లోని నేర విభాగంలో పని చేసే కానిస్టేబుల్ నిర్వాకం. బాధితురాలి ఫిర్యాదుతో కానిస్టేబుల్‌తోపాటు సహకరించిన అతడి భార్య, సహచర కానిస్టేబుళ్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... మేడ్చల్ పట్టణంలో నివాసం ఉండే యువతి.. తనకు రావాల్సిన డబ్బుల విషయంలో ఒకరితో వివాదం ఏర్పడింది. ఈ విషయమై గతేడాది మార్చి 21న మేడ్చల్ పోలీస్టేషన్‌కు వెళ్లి, సీఐని కలిసింది. యువతి తిరిగి వెళ్తున్న సమయంలో అక్కడే ఉన్న నేర విభాగంలో పని చేసే కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి(31) డబ్బులు తిరిగి రావడానికి సహకరిస్తానని నమ్మబలికి, ఫోన్ నంబర్ తీసుకున్నాడు. ఈ తర్వాత రోజూ సదరు యువతికి ఫోన్ చేసి డబ్బులు తిరిగి రావడానికి సహకరించే లాయర్‌ను కలిపిస్తానని ఫోన్ చేశాడు. నాలుగైదు రోజుల తర్వాత తన ఇంటికి లాయర్ వస్తున్నాడని డబ్బుల విషయమై మాట్లాడుదామని ఆమెను పిలిపించుకున్నాడు. తనకు పెళ్లి కాలేదని అంగీకరిస్తే పెళ్లి చేసుకుంటానని, డబ్బు వచ్చేలా చేస్తానని నమ్మించాడు. ఇందుకు ఆమె అంగీకరించలేదు. ఇప్పటికే తానుమోసపోయానని, కోర్టు చుట్టూ తిరుగుతున్నానని, పెళ్లి చేసుకోలేనని చెప్పింది. కానీ సుధాకర్ రెడ్డి ..తన కుల పట్టింపులు ఏమి లేవని.. పెళ్లి చేసుంటానని మాయ మాటలు చెప్పుతూ బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో 15 రోజులకు తిరిగి తన ఇంటికి పిలిపించుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం సుధాకర్ రెడ్డి తన వద్ద ఫొటోలు, వీడియోలు ఉన్నాయని యువతిని బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆమె గర్భం దాల్చడంతో బలవంతంగా మందుల మింగించి, గర్భ స్రావం అయ్యేలా చేశాడు. గతేడాది ఆగస్టు 15న సుధాకర్ రెడ్డి బాధిత యువతి ఫోన్ చేయగా అతడి భార్య బదులివ్వడంతో పెళ్లి అయిందన్న విషయం తెలిసింది. ఆ తర్వాత కూడా తనకు అది ఇష్టం లేని పెళ్లి అని నమ్మించే ప్రయత్నం చేశాడు. ఒక రోజు బాధితురాలి ఇంటికి వెళ్లి గొడవ పడగా.. బలవంతంగా ఫినాయిల్ తాగించడం తో అస్వస్థకు గురైంది. కాగా అదే ఏడాది నవంబర్ 23న సుధాకర్ రెడ్డి ఆ యువతిని తన ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడికి వచ్చిన యువతిపై సుధాకర్ రెడ్డి భార్య సింధూజ దాడికి పాల్పడింది. మరోసారి తన భర్త వెంట పడితే తన తండ్రితో కలిసి చంపిస్తానని బెదిరించింది. ఆ తర్వాత సుధాకర్ రెడ్డి స్నేహితుడైన మరో కానిస్టేబుల్ కళ్యాణ్‌గౌడ్‌తో కలిసి బాధిత యువతిని తుమ్మ చెరువు వద్దకు తీసుకెళ్లి, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతటితో కాకుండా డిసెంబర్ 10న మరోసారి బాధితురాలి ఇంటికి మద్యం తాగి వెళ్లి, కులం పేరుతో దూషించాడు. మరో ఆరు రోజులకు గిర్మాపూర్‌కు వెళ్లే దారిలో బుల్లెట్‌పై తీసుకెళ్లి, కిందికి తోసేశాడు. కాగా కానిస్టేబుల్ వ్యవహారం తెల్సిన పోలీసు అధికారులు అతడిని సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. కానిస్టేబుల్ ప్రవర్తనతో విసిగిపోయిన బాధిత యువతి ఈ నెల 4న మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

అక్రమ డంపింగ్‌పై హైడ్రా ఫిర్యాదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 7: చెరువుకు సంబంధించిన స్థలంలో అక్రమంగా లారీలతో మట్టిని తీసుకువచ్చి డంపింగ్‌చేస్తున్న వ్యక్తులపై హైడ్రా అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఫిలింనగర్ సైట్ -2 లోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 87 కింది భాగంలో ఉన్న రాక్ గార్డెన్ పార్కు, దాని పక్కనే ఉన్న చెరువుకు చెందిన స్థలంలో భవన నిర్మాణ వ్యర్థాలను, మట్టిని డంపింగ్ చేస్తున్నారు. డంపింగ్ కోసం వినియోగిస్తున్న వాహన డ్రైవర్ అంజి, డంపింగ్ చేస్తున్న వెంకటేశ్, జాకీర్‌లపై చర్యలు తీసుకోవాలంటూ హైడ్రా అధికారి సుజిత్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రియుడి మాటలు తట్టుకోలేక ఆత్మహత్య

సికింద్రాబాద్, ఫిబ్రవరి 7: తనపై ప్రియుడు పెంచుకున్న అనుమానం తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. వారాసిగూడ పోలీసుల వివరాల ప్రకారం.. బౌద్దనగర్ డివిజన్, అంబర్ నగర్ నల్లపోచమ్మ ఆలయ సమీపంలో నివాసం ఉంటున్న మచ్చ ప్రవీక(23) బీఎస్సీ నర్సింగ్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. సృజన్ అనే అబ్బాయిని ప్రేమిస్తోంది. ఈ క్రమంలో ప్రవీకపై అనుమానం పెంచుకున్న సృజన్.. ఆమెను మానసికంగా వేధిస్తున్నాడు. ఈనెల 6న ఓయూ ప్రాంతంలో ప్రవీకతో సృజన్ గొడవ పెట్టుకున్నాడు. వీరి ఫ్రెండ్ గొడవ వద్దని సృజన్ కు చెప్పినప్పటికీ వినలేదు. దీంతో మానసిక వేదనకు గురైన ప్రవీక ఈనెల 6న అర్ధరాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు